'ఓపెన్' పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- కలెక్టర్ పమేలా సత్పతి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 15 : ఈ నెల 25 నుంచి మే 2 వరకు జరుగనున్న ఓపెన్ స్కూల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణపై సోమవారం వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు అనుమతించవద్దన్నారు. పరీక్ష రాసే వారితోపాటు ఇన్విజిలేటర్లు సెల్‌ఫోన్లు తీసుకెళ్లకుండా చూడాలన్నారు. ఓపెన్ స్కూల్ ఎస్సెస్సీకి సంబంధించిన పరీక్ష కేంద్రాలు కరీంనగర్‌లో రెండు, హుజూరాబాద్‌లో ఒకటి ఏర్పాటు చేస్తున్నామని, ఈ మూడు కేంద్రాల్లో 475 మంది పరీక్షలు రాయనున్నారని చెప్పారు. అలాగే, ఇంటర్‌కు సంబంధించిన పరీక్ష కేంద్రాలు కరీంనగర్‌లో మూడు, హుజూరాబాద్‌లో రెండు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇందులో 881 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని వెల్లడించారు. పరీక్షలు సజావుగా జరిగేలా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. బస్సు సౌకర్యం కల్పించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు సజావుగా సాగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డీఆర్‌వో పవన్ కుమార్, జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు, జిల్లా వైద్యాధికారి సుజాత, డీఈసీ మెంబర్ అశోక్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ లక్ష్మీరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మధురానగర్‌లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

గంగాధర, ఏప్రిల్ 15: పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ గెలుపు ఖాయమైందని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. మండలంలోని మధురానగర్‌లో గల బీఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన వినోద్ కుమార్‌ను గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్, ఐదు నెలలు గడిచినా వాటిని అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని దుయ్యబట్టారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందన్నారు. కరీంనగర్ ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఐదేళ్లలో పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధికి నయా పైసా తీసుకురాలేదని, కులాలు, మతాలతో రాజకీయాలు చేయడం తప్ప పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసింది ఏమీ లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు బాధ్యతగా పనిచేసి, గ్రామాల్లో గడపగడపకూ వెళ్లి కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గంగాధర సింగిల్ విండో చైర్మన్ దూలం బాలాగౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాగి మహిపాల్‌రావు, ఎంపీటీసీ అట్ల రాజిరెడ్డి, నాయకులు వేముల అంజి, రామిడి సురేందర్, వడ్లూరి ఆదిమల్లు, మహేశుని ఈశ్వరయ్య, నాగారపు సత్యనారాయణ, దూలం శంకర్‌గౌడ్, పంజాల ఆంజనేయులు, బొల్లాడి శ్రీనివాస్‌రెడ్డి, దోమకొండ మల్లయ్య, లింగాల దుర్గయ్య, గంగాధర, సుంకె అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★KFC Hiring P/F Time Jobs in Hyd. SSC Pass, 18 yrs Abv. M&F. 13k with Food & Accom. PF/ Medical/ Bonus/ Incentive. Ph: 9392526486, 9704449461, 8688442326.
NT-136-All
CHANGE OF NAME
★I, MUJTABA AWARIS, R/o. 3-5-119, Osmanpura, Karimnagar, TS, Have changed my name as MUJTABA AWAIS, S/o. KHAJA KHUTUBUDDIN
NT-328856
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
నమస్తే తెలంగాణ
200
50
3+1
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

రాజకీయాలకు అతీతంగా మద్దతివ్వండి

- బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్
- జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్ హాల్‌లో న్యాయవాదులతో సమావేశం

న్యాయవాదులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్

కోర్టుచౌరస్తా, ఏప్రిల్ 15: గతంలో ఎంపీగా, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్‌గా న్యాయవాదుల సంక్షేమం, జ్యుడీషియరీ అభివృద్ధి కోసం కేసీఆర్ సహకారంతో ఎంతో కృషి చేశానని, వీటిని మేధావి వర్గమైన న్యాయవాదులు అర్థం చేసుకొని రాజకీయాలకు అతీతంగా తనకు మద్దతు తెలపాలని బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బీ వినోద్ కుమార్ కోరారు. సోమవారం జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్ హాల్‌లో న్యాయవాదులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, న్యాయవాదుల సంక్షేమం కోసం రూ.100 కోట్లు కేటాయించడం ద్వారా న్యాయవాదులకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయని తెలిపారు. తెలంగాణ విభజన తర్వాత ప్రత్యేక హైకోర్టు కోసం తాను చేసిన కృషిని గుర్తు చేశారు. అలాగే హైకోర్టులో జడ్జిల సంఖ్య పెరిగేందుకు తానే కారణమని పేర్కొన్నారు. కరీంనగర్‌ను స్మార్ట్ సిటీ చేయడం, రైల్వే లైన్ తీసుకురావడం అందరికీ తెలిసిందేనని, త్వరలోనే కరీంనగర్‌కు నేరుగా రైలు వస్తుందని, రైల్వే జంక్షన్‌గా కరీంనగర్ మారనుందని తెలిపారు. కేంద్రంలో రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా సమస్యలపై గట్టిగా గళం వినిపించి సాధిస్తానని, రానున్న రోజుల్లో న్యాయవాదుల సంక్షేమం, జ్యుడీషియరీ అభివృద్ధి కోసం ఎన్నో చేసే ఆలోచనలు ఉన్నాయని పేర్కొన్నారు. ఏది చేసినా తాను న్యాయవాదిగా ఉన్నందువల్లే సాధ్యమైందని తెలిపారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్‌కుమార్‌ను న్యాయవాదులు సన్మానించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పీవీ రాజకుమార్, ఉపాధ్యక్షుడు రఘువీర్, ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, సుడా మాజీ చైర్మన్ రామకృష్ణారావు, పెంచాల ప్రభాకర్‌రావు, దేవ కిషన్, పూరెల్లి రాములు, సీనియర్, జూనియర్ మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

ట్రస్టీ సేవలు చిరస్మరణీయం


మధుసూదన్‌రావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వినోద్‌కుమార్

తిమ్మాపూర్, ఏప్రిల్ 15: ఎల్ఎండీ కాలనీలోని స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్ట్ సభ్యుడు జువ్వాడి మధుసూదన్‌రావు సేవలు చిరస్మరణీయమని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కొనియాడారు. ట్రస్ట్ సభ్యుడు మధుసూదన్‌రావు ఇటీవల మరణించగా, ఆయన సంతాప సభను మానసిక వికలాంగుల పాఠశాల ఆవరణలో ట్రస్ట్ చైర్మన్ చాడ వెంకట్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పిల్లలతో ముచ్చటించారు. కార్యక్రమంలో పాఠశాల ఏవో బాలరాజు, ట్రస్ట్ సభ్యులు, మధుసూదన్‌రావు కుటుంబసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వినోద్‌కుమార్‌తోనే సమస్యలకు పరిష్కారం

- డాక్టర్ బోయినపల్లి మాధవి
- ఎలగందుల, ఖాజీపూర్‌లో బీఆర్ఎస్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం

ఖాజీపూర్‌లో ఉపాధి హామీ కార్మికులతో మాట్లాడుతున్న వినోద్‌కుమార్ సతీమణి డాక్టర్ మాధవి

కొత్తపల్లి, ఏప్రిల్ 15: రాష్ట్రంలోని పలు సమస్యలపై మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్‌కు స్పష్టమైన అవగాహన ఉందని, ఉపాధి హామీ కూలీల సమస్యలు శాశ్వతంగా పరిష్కారం కావాలంటే ఆయనను కరీంనగర్ ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించాలని వినోద్‌కుమార్ సతీమణి డాక్టర్ మాధవి కోరారు. ఖాజీపూర్, ఎలగందుల గ్రామాల్లో ఉపాధి హామీ పని ప్రదేశాలతోపాటు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి కార్మిక హక్కులను సాధించాలంటే కార్మికుల పక్షపాతి అయిన వినోద్ కుమార్‌తోనే సాధ్యమవుతుందన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నదని, దానిలో భాగంగానే కూలీలకు వారం వారం వేతనాలు చెల్లించాల్సి ఉండగా కావాలనే జాప్యం చేస్తున్నదని విమర్శించారు. కరీంనగర్ ఎంపీగా గెలిచిన బండి సంజయ్‌కుమార్ ఏనాడూ గ్రామాలను సందర్శించిన దాఖలాలు లేవని, ఎన్నికలప్పుడే ఆయనకు ప్రజలు, గ్రామాలు గుర్తుకు వస్తాయన్నారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా గ్రామాలు, పట్టణాలకు రావాల్సిన నిధులు వస్తాయని, ప్రత్యేకంగా బండి సంజయ్ గ్రామాలకు ఒక్క రూపాయి కూడా తెచ్చింది లేదన్నారు. మార్పు పేరుతో అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని విస్మరించిందని, ఆ పార్టీలోని నాయకులు పదవుల కోసం పాకులాడడమే తప్ప ప్రజలకు చేసేదేమీలేదన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు తగిన బుద్ధి చెప్పాలంటే కారు గుర్తుకు ఓటు వేసి వినోద్‌కుమార్‌ను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పిల్లి శ్రీలతామహేశ్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు సాబీర్ పాషా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రెడ్డవేణి మధు, కొత్తపల్లి వైస్ ఎంపీపీ భూక్యా తిరుపతినాయక్, నాయకులు బోనాల శంకర్, బోనాల నర్సయ్య, ఆవుల శ్రీనివాస్, శ్రీరామ్ సురేందర్, యాస వెంకన్న, ఇల్లెందుల శేఖర్, సోమినేని తిరుపతి, లింగయ్య, వెంకటేశ్వర్‌రావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిద్ర మత్తులో అదుపు తప్పిన కారు..

- ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు
- చికిత్స పొందుతూ ఒకరు మృతి

శంకరపట్నం, ఏప్రిల్ 15: ఓ వ్యక్తి నిద్ర మత్తులో డ్రైవ్ చేస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలైన ఘటన కేశవపట్నం శివారులో చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. హుజూరాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన ముద్రవేని ప్రభాకర్, ఆయన బాబాయి సైదాపూర్ మండలం అమ్మనగర్తి గ్రామానికి చెందిన గోనెల సుదర్శన్, ఇతడి (సుదర్శన్) మనుమరాలు చిన్నారి శ్రీవర్షిణితో కలిసి ఆదివారం వీణవంక మండలం కొండపల్కలలో జరిగిన ఓ దశ దిన కర్మకు హాజరై సోమవారం తెల్లవారుజామున కారులో తిరిగి వస్తున్నారు. కేశవపట్నం శివారులోని రాజా మెస్ వద్దకు చేరుకోగానే కారు అదుపు తప్పి రోడ్డు పక్కనున్న చెట్టును వేగంగా ఢీకొన్నది. ఈ ప్రమాదంలో ముగ్గురికీ తీవ్ర గాయాలై కారులో ఇరుక్కుపోయారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. కారులో ఇరుక్కుపోయిన వారిని పోలీసులు లారీ డ్రైవర్లు, క్లీనర్ల సహాయంతో అరగంట పాటు శ్రమించి బయటకు తీశారు. ఈఎంటీ సతీశ్‌రెడ్డి క్షతగాత్రులకు వైద్య సహాయం అందిస్తూ హుజూరాబాద్ దవాఖానకు, అక్కడినుంచి వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సుదర్శన్ (70) మృతి చెందాడు. తెల్లవారుజామున నిద్ర మత్తులో కారు అదుపు తప్పడం వల్లే ప్రమాదం జరిగినట్లు కారు నడుపుతున్న ప్రభాకర్ తెలిపాడు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రమాదానికి గురికావడంతో పలువురు విచారం వ్యక్తం చేశారు.

సీఎం రేవంత్ దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలి

- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్

మాట్లాడుతున్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్

హుజూరాబాద్‌టౌన్, ఏప్రిల్15: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సచివాలయం పక్కనే ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ముఖ్యమంత్రి కనీసం పూలమాల వేయకపోవడం ఆయన అహంకారానికి నిదర్శనమని, వెంటనే దళిత సమాజానికి సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం హుజూరాబాద్‌లోని తన నివాసంలో మాట్లాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మీద ఉన్న గౌరవంతో కేసీఆర్ ప్రభుత్వం సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టిందని, అలాగే 125 అడుగుల భారీ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. అంబేద్కర్ జయంతి రోజు దేశంలోనే ఎత్తైన ఆయన విగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం అలంకరణ కూడా చేయించకపోవడం బాధాకరమన్నారు. అంబేద్కర్‌కు జరిగిన అవమానానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు. దళితుల ఆత్మగౌరవం కన్నా పదవి ఎక్కువైందా? అని ప్రశ్నించారు. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ వెంటనే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ మీద గౌరవం లేని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆయన పేరు పెట్టిన సచివాలయంలో ఎలా కూర్చుంటున్నారో చెప్పాలన్నారు. దళిత సమాజాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న చూపు చూస్తున్నదని, పార్లమెంట్ ఎన్నికల్లో తమ సత్తా ఏమిటో కాంగ్రెస్ ప్రభుత్వానికి చూపిస్తామని హెచ్చరించారు.

కేడీసీసీబీ సేవలను వినియోగించుకోవాలి

శంకరపట్నం, ఏప్రిల్ 15: ఖాతాదారులు కామన్ సర్వీస్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ ప్రవంతి కోరారు. సోమవారం మండల కేంద్రంలో తాడికల్ సింగిల్ విండో ఆధ్వర్యంలో కేడీసీసీ బ్యాంక్ బ్రాంచ్ పక్కన కామన్ సర్వీస్ సెంటర్, చలివేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో కొనుగోలు కేంద్రం డైరెక్టర్లు, కేడీసీసీ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

శంకరపట్నంలో కామన్ సర్వీస్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ ప్రవంతి

సత్యంగౌడ్‌కు జాతీయస్థాయి పురస్కారం

సత్యంగౌడ్‌కు పురస్కారాన్ని అందజేస్తున్న నిర్వాహకులు

హుజూరాబాద్‌టౌన్, ఏప్రిల్ 15: పట్టణానికి చెందిన ప్రముఖ కవి, రచయిత, మానవ విలువల పరిరక్షణ సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ నాగుల సత్యంగౌడ్ జాతీయస్థాయి మయూరి పురస్కారాన్ని అందుకున్నారు. ఉగాది పండుగను పురస్కరించుకొని సోమవారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభ మీటింగ్ హాల్‌లో తెలుగు వెలుగు సాహితీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పోలోజు రాజ్‌కుమార్ అవార్డు ప్రదానం చేశారు.

'కాల్వల కబ్జాపై చర్యలేవి?'

గుండ్ల చెరువు మత్తడిని పరిశీలిస్తున్న అధికారులతో సమ్మయ్య

హుజూరాబాద్‌టౌన్, ఏప్రిల్ 15: కొంత కాలంగా హుజూరాబాద్ పట్టణంలో చెరువులకు సంబంధించిన కాల్వలు యథేచ్ఛగా ఆక్రమణకు గురవుతున్నా ప్రభుత్వ సంస్థలు ఏంచేస్తున్నాయని ముదిరాజ్ మహాసభ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు కొలిపాక సమ్మయ్యముదిరాజ్ ప్రశ్నించారు. పది రోజుల క్రితం మోడల్ చెరువు నుంచి గుండ్ల చెరువును నీటిని నింపే కాల్వను కొందరు స్వార్థపరులు కబ్జా చేశారని ఆయన ఫిర్యాదు చేయగా, సోమవారం మున్సిపల్, ఇరిగేషన్ శాఖల అధికారులు విచారణ జరిపారు. కాగా, కాల్వను కబ్జా చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడంతోపాటు దానిని తిరిగి నిర్మించాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు.

ఘనంగా వీడ్కోలు సంబురాలు

మాట్లాడుతున్న వీసీ మల్లేశ్

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 15 : మంకమ్మతోట లోని శ్రీ చైతన్య డిగ్రీ, పీజీ కళాశాలలో సోమవారం విద్యార్థుల వీడ్కోలు సంబురాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాతవాహన విశ్వ విద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ సంకశాల మల్లేశ్ పాల్గొని విద్యార్థులకు ఉన్నత విద్యపై దిశా నిర్దేశం చేశారు. కళాశాల చైర్మన్ రమేశ్‌రెడ్డి వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. వేడుకల్లో కళాశాల డైరెక్టర్ కే నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

హక్కులపై అవగాహన

కరీంనగర్ రూరల్: ఏప్రిల్ 15: నగునూర్‌లోని తెలంగాణ సాంఘిక గురుకుల సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ సమత అధ్వర్యంలో రసాయన శాస్త్ర విభాగం సౌజన్యంతో మేధో సంపతి హక్కులపై సోమవారం ఆన్‌లైన్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. దీనికి రిసోర్స్ పర్సన్‌గా రమేశ్ వనపర్తి హాజరై విద్యార్థినుల మేధో సంపతి హక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ప్రోగ్రాం డైరెక్టర్ డా జీ సమత, వైస్ ప్రిన్సిపాల్ ప్రోగ్రాం ఆర్గనైజింగ్ కమిటీ జీ స్వప్న, బీ మనీష పాల్గొన్నారు.

కేంద్ర బలగాల కవాతు

శంకరపట్నం/ మానకొండూర్ రూరల్, ఏప్రిల్ 15: లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో కేంద్ర బలగాల కవాతులు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామంలో పారా మిలటరీ దళాలతో కలిసి పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్ మాట్లాడుతూ, ఎన్నికల్లో ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కేశవపట్నం ఎస్ఐ లక్ష్మారెడ్డి, పోలీసు సిబ్బంది, పారా మిలటరీ దళాలు, గ్రామస్తులు పాల్గొన్నారు. మానకొండూర్ మండలం అన్నారం గ్రామంలో నిర్వహించిన కేంద్ర బలగాల కవాతులో మానకొండూర్ సీఐ రాజ్ కుమార్ మాట్లాడుతూ, ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో కేంద్ర బలగాల అధికారులు, పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మానకొండూర్ రూరల్: అన్నారంలో కవాతు చేస్తున్న కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులు

బీఎల్‌వోలకు శిక్షణ

కలెక్టరేట్, ఏప్రిల్ 15 : పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన శిక్షణ శిబిరాలను ఎన్నికల సంఘం కొనసాగిస్తున్నది. ఇందులో భాగంగా బూత్‌స్థాయి అధికారులకు సోమవారం పలు అంశాలపై ఎన్నికల అధికారులు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. ఓటరు నమోదు కార్యక్రమం గడువు ఈనెల 15తో ముగియగా, కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారి వివరాలన పరిశీలన, పోలింగ్ చీటీల పంపిణీ విధానం, ఇంటి నుంచి ఓటు వేసేందుకు దరఖాస్తు చేసుకున్న 85 ఏళ్లు పైబడ్డ వృద్ధులు, దివ్యాంగుల ద్వారా ఓటు వేయించే విధానంపై బీఎల్‌వోలకు శిక్షణ ఇచ్చినట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కే మహేశ్వర్ తెలిపారు. అనంతరం బీఎల్‌వోలకు పెండింగ్‌లో ఉన్న రెమ్యూనరేషన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కరీంనగర్ అర్బన్, రూరల్ తహసీల్దార్లు రమేశ్, నవీన్‌తో పాటు పలువురు ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన

శంకరపట్నం/ హుజూరాబాద్‌టౌన్, ఏప్రిల్ 15: పౌర సరఫరాల, వ్యవసాయ శాఖల అధికారులు సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. డీఎస్‌వో గౌరీశంకర్ డీటీసీఎస్ వేణు గోపాల్‌తో కలిసి శంకరపట్నం మండలం తాడికల్, మొలంగూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, వసతులు, ధాన్యం తేమ శాతం, తూకం, గన్నీ బ్యాగులు, తదితర అంశాలపై నిర్వాహకులను ఆరా తీశారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఇన్‌చార్జిలను ఆదేశించారు. అలాగే హుజూరాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇప్పలనర్సింగపూర్, దమ్మక్కపేట, మండలంలోని రంగాపూర్‌లో గల వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఈవో సతీశ్ పరిశీలించారు. కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో హుజూరాబాద్ సొసైటీ సీఈవో వివేకానంద, డీసీఎంఎస్ ఇన్‌చార్జి ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.

19 నుంచి డిగ్రీ ఆరో సెమిస్టర్ పరీక్షలు

హుజూరాబాద్‌టౌన్, ఏప్రిల్ 15: ఈ నెల 19 నుంచి డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఆరో సెమిస్టర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు శాతవాహన విశ్వ విద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారులు ఆదేశాలు జారీ చేశారని వీఎస్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీవీఎన్ హనుమకుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాలకు ఉదయం 8 గంటలకు చేరుకోవాలని సూచించారు.

సాంస్కృతిక ఉత్సవాలను విజయవంతం చేయాలి

'సింగిడి' వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్

హుజూరాబాద్ రూరల్, ఏప్రిల్ 15: సింగాపూర్ గ్రామంలోని వీఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో సోమవారం రాష్ట్ర స్థాయి సాంస్కృతిక ఉత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్ 'సింగిడి'ని ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వీవీ హనుమాకుమార్ ఆవిష్కరించారు. ఈ నెల 20, 21న హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించే రాష్ట్రస్థాయి సాంస్కృతిక ఉత్సవాల్లో విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని ఏబీవీపీ నాయకులు ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి గోస్కుల అజయ్, సంయుక్త కార్యదర్శులు తేజ, అభిషేక్, కన్వీనర్ సత్యనారాయణ, కోకన్వీనర్ శనిగారపు అజయ్, సోషల్ మీడియా కన్వీనర్లు ఓం ప్రకాశ్, గౌతమ్, శివ, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రజెంటేషన్ స్కిల్స్‌ను పెంచుకోవాలి

మాట్లాడుతున్న కిట్స్ డైరెక్టర్ శంకర్

హుజూరాబాద్ రూరల్, ఏప్రిల్ 15: ప్రతి విద్యార్థి ప్రజెంటేషన్ స్కిల్స్‌ను పెంచుకోవాలని సింగాపూర్ కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ కందుకూరి శంకర్ సూచించారు. కళాశాలలో ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో సోమవారం 'నేషనల్ కాన్